శ్రీ

జానకీనాయక శతకము

వేదగిరి నృకేసరి తారావళి

కోదండరామ దండకము

స్తోత్ర పంచకము



గ్రంథకర్త:

నరహరి గోపాలాచార్యులుగారు,

తమ్మర.



పరిష్కర్త:

శతావధాని సంపన్ముడుంబ సింగరాచార్యులుగారు,

జగ్గయ్యపేట.



బెజవాడ, ఆంధ్రగ్రంథాలయ ముద్రాక్షరశాలయందు

క. కోదండరామయ్యగారిచే ముద్రింపఁబడియె.

1932.

[వెల రు. 0-2-0.

శ్రీ

జానకీనాయక శతకము

వేదగిరి నృకేసరి తారావళి

కోదండరామ దండకము

స్తోత్ర పంచకము



గ్రంథకర్త:

నరహరి గోపాలాచార్యులుగారు,

తఘ్మర.



పరిష్కర్త:

శతావధాని పంపన్ముడుంబ సింగరాచార్యులుగారు,

జగ్గయ్యపేట.



బెజవాడ, ఆంధ్రగ్రంథాలయ ముద్రాక్షరశాలయందు

క. కోదండరామయ్యగారిచే ముద్రింపబడియె.

1932.

[వెల రు. 0-2-0.

మహాత్ములకు మనవి :—

భగవత్ప్రేరితుఁడనై వ్రాసిన యీ గ్రంథములను జదివినవా రెల్లర కిర్యాది నాకవితా ప్రథమప్రయత్న మని తేటపడగలదు. కావున నిందలి దోషములను క్షమింపఁ బ్రార్థనము.

ఈ గ్రంథరచనమునకుఁ బ్రోత్సహించుటయేగాక ముద్రణము నకును సంపూర్ణముగా ధనసాహాయ్యమును గావించిన నా మిత్రు లందఱకును గృతజ్ఞుఁడను.

ఛేకశ్రమమని యైనఁ దలంపక గ్రంథమును జక్కగాఁ బరిష్క్ శ్రీమాన్ శతావధాని సంపన్నుఁడుంబ సింగరాచార్యులుగారికి నభివందనములు.

ఇట్లు విధేయుఁడు,

గ్రంథకర్త.





శ్రీహయగ్రీవాయ నమః

జానకీనాయక శతకము.

శా॥ శ్రీలక్ష్మీహృదయారవిందమధుపా! మునీశ్వరస్వాంతసమ్మోదమూ
ర్తీ! లోకేశకిరీటదివ్యమణిరంజితపాదపంకేజ! దే
వా! లంకాపురనాథకంఠదళనోద్దామప్రతాపప్రభా! దృ
గ్జాలప్రోషితభక్తపాప! సకలేశా! జానకీనాయకా! ౧

మ॥ సకలాంభోధిపరీతభూవలయరక్షాదక్షదోస్సార! స్వీ చ
యకళాపాలితసర్వలోకసుమనోయానీయమానాగసామజ! ర ౧౫
త్నకలాపోజ్జ్వలదంఘ్రిపద్మయుగళా! దీనార్తికల్పద్రుమా
జ! కరీంద్రప్రభవాదా! సాధుగుణా! సత్కీర్తిసాంద్రా! జానకీనాయకా!

శా॥ సారాసారవివేకముల్ దెలియ, నేర్చి నయముల్ జూపితే,
దేరంగాని గుణస్వరూపములు మోదింపం బూనితే,
దో రాకేందుముఖా! ధనస్త్రీకాళంగిన్ బు సేవించి వే
సారున్ వ సనమొందె నెడం బగేశ! జానకీనాయకా! 3

శా॥ బాలుండ్నై నపి చింతన్ జనకుండాదంగిన్ విచారించి లో
పాలోపంబులు జూడక నూతి నాపా! నాబుద్ధిన్ భవ
లీలాసార మోహము గనక యిపు డే బంబిస్తాన్ సెపు మో
శ్రీలోలా! సుజనాభి వంద్య! మురారీ! జానకీనాయకా! ౪

మ॥ అనుగా నీనామ సన్మానము తెల్పుగరాదనమ్మి నీ బట్టి న్నారు
దరహీందాపాము భానుడా, కిరీ నేర వచ్చినే నాకు? మ
న్నించి తత్రంబుస భీతి విడి గొంటుం జింపి, నా, నన కో
పరబా! నిదయగల్గ భీతిపనరింబా! జానకీనాయకా! ౫

మ॥ కొనియాడందగు నీకథాసుధల వెక్కుల్ గ్రంథముల్ జాటు, నై
నను నాతోఁచినరీతి వాగెద, నదైన్యంబు కృపాదృష్టిచే
తని సుమ్మా, భవసాగరం [illegible] యీదంగఁ జేయవో? శత్త్రకాం
చనచేలా! మణిమౌక్తికాన్వితసుభూషా! జానకీనాయకా! ౬

మ॥ వరదా! నే నొనరించు కృత్యములు నెన్నన్ శక్యమే? క్రూరక
ర్కశరతిం బాల్పడి సంచరించి కపటం [illegible] బె భాషింతు, నే
కరణిం బ్రోచెదవో యటంచు మదిఁ జింతామగ్నుఁ [illegible] బరా
త్పర! నీచిత్తము నాకు భాగ్య [illegible] గదా! జానకీనాయకా! ౭

మ॥ అరయన్ భాగవతాగ్రగణ్యుఁ డగు [illegible] దండి చే
బరితాపంబు సహింపనోపక 'హరీ! పద్మాక్ష! దేవేశ! శ్రీ
ధర! నారాయణ! నన్నుఁ [illegible] సురనాథా!'' యటంచు వేడంగ స
త్వరవాత్సల్యముఁ జూపి ప్రోచితివి గాదా? [illegible]నకీనాయకా! ౮

ఘోరాపదాపన్నుఁడగు [illegible] శ్రీశ [illegible] "ని
[illegible] గిరాధ [illegible] నాథు'' మా
[illegible] భీకరుని [illegible] రక్షింపవా?
విల [illegible] చరిత్ర! [illegible] నాయకా! ౯

"భర మీరాత్మ, హా! [illegible] గనుమిఖు [illegible] దె
చ్చెల [illegible] , [illegible] జగన్నాథ! శ్రీ
కర!" యటం చంగలి [illegible] ధారాపాతిం
[illegible] గిరిరాడ్వైరిని గాంచి ప్రోవవె? సుఖాంగా! [illegible]కీనాయకా! ౧౦

"హా! కృష్ణా! కరుణానిధీ! భవహరా! హా! పాండవప్రాణనా
థా! కౌరవ్యులు నాదువస్త్రము [illegible] దత్యంబు [illegible] బంధులై
యాకర్షింపఁదలంచి, రే గతి [illegible] , [illegible] దక్షిణం
బాకం జేత్రుణ కక్షయా [illegible] జానకీనాయకా! ౧౧

శా॥ గాధేయానుచరుండవై మిథిల కేగం దోవ పాపాంద్రశా
పాధీనోపలశా [illegible] భవ్యపదరజంబ ట్టమరే దోష పా
థోధిం దాటి యహల్య యొప్పఱియుటల్ దోఁచంగదా? మేదినీ
నాథా! గుప్తభుజంగసంచయసుపర్ణా! జానకీనాయకా! ౧౨

మ॥ ధ్రువుఁ డొంతేఁ బినతల్లిమాటలకుఁ గుందిం వెడిం బట్టణం
బు నిసరించి వనంబుఁ జేరి సుగుణాంభోరాశివౌ నిన్నుఁ గూ
ర్చి పిరాగంబు జలింపనీక మదిలోఁ జింతింపఁగా నిశ్చలం
బవినాశంబగు స్థాన మిచ్చితి గదా! జానకీనాయకా! ౧౩

మ॥ అరుణా మీఁదయు, వత్సలత్వ మభయం బత్యార్తిసిర్ణాశ మం
బరలాభం బసుశోషణం బచలమైశ్వర్యంబులు గాంచి ర
ద్రిర! ధ్రువాంబరీషవిభీషణ ద్రౌపదీ వాయుశాత్మజాహల్యలుఁ
సురపూజ్య ... ప్రముఖుల్ ... మునీశ్వరులు జానకీనాయకా! ౧౪

మ॥ అడవిన్ శబరి స్వ ... ఫలంబు లెమ్మియరల్ జపుల్ జూచి తె
చ్చి ... హించి ... సంతోషించి దాస్యంబు నే
ర్పడ నొప్పించి యనేకసౌఖ్యసుధాభాగ్యంబుగా భక్తచే
ర్గడగాఁ జేసితిగదె భక్తవత్సలా! జానకీనాయకా! ౧౫

మ॥ ఉరగంబే సుఖతల్ప ... నా కన్నద్ర్య మాపక్షి సు
స్థిరమౌ వాహన ... చక్రి మే
వరశస్త్ర ... ననుఁ జేరనే
ర రటంచు ... సుఖాంబుధి ... జానకీనాయకా! ౧౬

శా॥ ఈనే ప్రోవకయున్న ... దాసి ... యు వేళ్ళించునా?
యే వైభవము ... లేనే లేదె? చింతామణీ
శ్రీ విభవ ... చేసికోను వ్యాపార మీ
వే ... జానకీనాయకా! ౧౭

మ॥ నరమాత్రుల్ ... యాశ ... జేర్చి యుష్మత్పదా
భిరతిం గూర్పను చాలు ... డెందమువాఁడన్ రమా
వర! యుష్మత్పదకమల ... నాం ... సంసారసా
గర ... జానకీనాయకా! ౧౮

మ॥ అహిరాట్కల్ప! ఘనంబె ... నవ! సీతానామంబుమా
సహితుండై శివుఁ డేలనీయు జప, ... భక్తిధూ
ర్వహు లెట్లభ్యసనంబొనర్తురు సునీవాంఘ్రిసిద్ధుల్ మహా
మహిమల్ గల్గున దెట్లు దివ్యమణిపర్యా! జానకీనాయకా! ౧౯

మ॥ నిను గీర్తింపఁగ విద్యనేర్చితిని గానీ పొట్టకోసంబుగా
దు, నిరాకాంక్షితబుద్ధిచే నినుదలంతుంగాని లోకంబులో
ఘనుఁ డన్ పేరు వహింపఁగాదు, భవమోక్షప్రాప్తికై పూజఁ జే
తునుగానీ ధనవాంఛఁ గాదు శ్రితబంధూ! జానకీనాయకా! ౧౦

మ॥ అయయో దీనజనౌఘపోషకుఁడవీవై యింతకాఠిన్య మా
రయుచున్నం దమదాసవర్గ మెటు జేరం బోవు? నన్నేడు వ
చ్చి యెవం డాదుకొనంగలండు? కరుణం జేపట్టి రారమ్మి లె
మ్మి యనాథుం గడగంటితోఁ గనుమి స్వామీ! జానకీనాయకా! ౧౧

మ॥ తనువుల్ వీడెడుకాలమం దఖిలసంతాపంబులం గూర్చు బం
ధనముల్ కంఠమునం దగిల్చి యమదూతల్ లాగఁ జిత్తభ్రమం
బున "నారాయణ! వాసుదేవ!" యని సంబోధించు భాగ్యంబు గ
ల్గునో? లేదో? యిపుడే పఠింతు శుభవాక్యల్ జానకీనాయకా! ౧౨

మ॥ దొర వీ, వేను ద్వదాశ్రితుండ, నని యెంతో యాసచే వేసవే
లరయన్ వేసముఁ గ ధరించితిని దేలా మెచ్చ వీవేసమే
కరుణాబ్ధీ! తుదివేస మింక నయినం గాంక్షించిన ట్లెన్న, వ
స్త్రరహింప్ వేసము మానుమున్న సుఖినౌదున్ జానకీనాయకా! ౧౩

మ॥ నిను నీశున్ మనసారఁ గన్గొనట సంద్రష్టంబుగాఁ దోఁచె యూ
వనమూ కొంతె గతించె దేహము మహాపాతాహతిన్ భూమియం
దును వ్రాల తాళఫలంబురీతి నెపు డేదో వేళ భూపాతమొం
దినఁ బై నే సుఖమొందఁ గల్గుదునె? కృపాబ్ధీ! జానకీనాయకా! ౧౪

మ॥ తనువుం బోతముగా నొనర్చి దృఢచిత్తంబన్ ధ్వజం బెత్తి స
జ్జనసంగం బను పెందెరం దిగిచి నిష్ఠాసక్తి యన్ మారుతం
బును జేకూర్చి జ్ఞానమార్గమునఁ బోఁ బో భక్తి యన్ నావికేం
ద్రునితోఁ డొంది భవాబ్ధి దాటి సుఖియింతున్ జానకీనాయకా! ౧౫

మ॥ పరమాత్మా! భవబంధభేదనకళాప్రావీణ్యశీలా! దయా
కర! నీనామ మహాత్మ్యశంబు జపమం గావించు ధన్యాత్ము లె
ల్లరు సత్యవ్రతధారులై జగము లేలంజాలు తేజంబుఁ గాం
చి రటం చందురు పండితుల్ సతతమున్ శ్రీజానకీనాయకా! ౧౬

మ॥ వినుతుల్ సేయుదమన్న నావిబుధులే వేదాంతశాస్త్రంబు లె
ల్లను శోధించి నుతింపనేర రనఁగా లౌల్యప్రధానుండ న
జ్ఞనదూరీకృతచిత్తుఁడే కుజనుఁ డోజన్ సన్నుతుల్ సేయఁ జా
లునె? దీనావనకల్పభూజ! కరుణాబ్ధీ! జానకీనాయకా! ౨౭

మ॥ సమచిత్తత్వము శాంతికారణము, నిశ్శంకత్వమే మోక్షమా
ర్గము, సద్భక్తియె సాధనోత్తమముగాఁ గన్పట్టు సత్యంబు స
ర్వము నత్యంతవిషాదసంఘటకమై భ్రాంతంబుఁ జేయుట్టు స
త్యమునున్ మిథ్యంతయు నీలనీరదశుభాంగా! జానకీనాయకా! ౨౮

మ॥ భవభారంబు హరించి దుష్టగుణసంబంధంబులం బాపి చి
త్తవిషాదంబు నపాకరించియుఁ బవిత్రస్థానభాగతిన్ భక్తిభా
వవిశిష్టాత్మునిఁ జేయుభార మది నీపైఁ బెట్టినాఁడన్ రమా
ధవ! సర్వంబునకున్ సమర్థుఁడవుగాదా! జానకీనాయకా! ౨౯

శా॥ నాచిత్తం బకటా దొలంగి, తొడవుదియుండం గామలోభాదిసం
బాధాయత్ సుఖవేదనన్ ధనము మాయం జేసి, రవ్వారి సం
ఘాచారంబులు మాపుమాపి తులల చోరాగ్రేసరుం గట్టి న
న్నేచందంబున బాగ చేసెదవొ తండ్రీ! జానకీనాయకా! ౩౦

మ॥ కుజనుల్ సజ్జనులంచు నీయెదుట సంకోచింపఁగా నేల? భూ
మి జనింపంగల జీవకోటులను నెమ్మిం బ్రోచుమహాత్ముఁడ వ
ఘజనప్రార్థన మాలకించు ప్రభువు లేకే బ్రోవఁగా దక్షుఁ డో
గజరాజస్తుత! నీవు దక్షగ శుభాంగా! జానకీనాయకా! ౩౧

మ॥ అసలే లేదని చెప్ప వచ్చి కటకా లో నాసించువాఁ డారయన్
వసుధం గల్గునె? దర్పణంబె యొసఁగన్ బాధించు నిన్నట్టి లిం
క సమగ్రోచ్చఘనప్రబంధపు చక్కన్ నమ్మంగా నౌ, సుధా
రసమాధుర్యవచోవిలాస! విభవేంద్రా! జానకీనాయకా! ౩౨

మ॥ నిను సేవింపను భాగ్య మబ్బుటకునై నే నెంతప్రార్థించినన్
వినవో? లేక చెప్పుల్ వినంబడవొకో? విద్వాంసులం గావఁగాఁ
జనినావో? యటుగాదు కాదు జగదీశా! దుష్టుఁడం చెంచితే
మొ? నవాంభోధరదేహ! దాసుఁడను జుమ్మా జానకీనాయకా! ౩౩

మ॥ జననంబందఁగఁజేసి భూమిని, సుధీసాంగత్యహీనంబు జీ
వన మిప్పించి, యనేకరీతుల వృథావాంఛాఫలార్థానుభూ
తినిఁ గల్పించి యిటేల నన్ వృజినవార్ధిం ద్రోతువయ్యా దయా
వనధీ! యం చని పిల్వవ ద్దనెదొ? దేవా! జానకీనాయకా! ౩౪

మ॥ మహి రంగావని, యంబరస్థలము రమ్యంబౌ గుడారంబు, భా
నుహిమాంశుల్ దివిటీలు, శైలతరు లెన్నో చిత్రవర్ణంబు, లీ
యహముల్ రాత్రులు బెందిరస్ఫురణు, లుద్యత్సూత్రధారుండ వీ
వహహా! లోకము నాట్యసంఘ మొకో? శ్రీపా! జానకీనాయకా!

మ॥ "ఇఁక నిన్నాళ్ళకు దర్శనం బిడుదుఁ జుమ్మా చక్కఁగానుండు పో
మ్మికు మూరా" యని పల్కెదో! నిజముగా మోమోటమేయుంచి యో
పికతోఁ బ్రోతువా? కాదు లేదనిన నీవే చెప్పు మింకెవ్వ రే
లికలై దీనుల మమ్ముఁ బ్రోచెదరు హాళిన్ జానకీనాయకా! ౩౬

మ॥ అకలంకాత్మసుఖంబుఁ గన్గొనక తృష్ణాపూరితంబైన లౌ
కికకృత్యంబున సంచరించు చఘసక్తిం దూల్చు నీ భక్తిభా
వకలాపంబు హృదంబుజాతమునఁ బెంపంగల్గు మార్గంబు రో
యక కట్టా! చెడులోవఁబోతిఁ బశువల్లె జానకీనాయకా! ౩౭

మ॥ పతితుల్ వేలకొలంది మీచరణసేవం జేసి సమ్మోహసం
తతి స్వప్నంబున నైనఁ గోరక కఖిలార్థం బీవ యొసంగెంచి యు
గ్రతఁ బోనాడి భవద్దయారససమగ్రత్వంబునన్ మోక్ష మొం
ది తుదన్ సౌఖ్యముఁ జెందియుండిరఁట గాదే జానకీనాయకా! ౩౮

శా॥ కామధ్వాంతము నన్నుఁజుట్టి విడువంగాఁబోక సుజ్ఞానదీ
పామోదంబును బొందనీయక నినుం బ్రార్థింపఁగా నీయ కు
ప్వామకోత్రధముఁ గల్గఁజేయు నిది పెన్ దయ్యంబు నాపాలి కి
స్సీ! మాయింపుము గామభూతగరిమన్ శ్రీజానకీనాయకా! ౩౯

మ॥ అఖిలాజాండకటాహసంభరితజీవావాసదేహంబులం
దు ఖలుల్ సజ్జను లంచు భ్రాంతిఁగొన నెంతో భేదమే కల్గెడున్.
నిఖిలాంతస్థుఁడు వాసుదేవుఁ డనుచున్ వీక్షింప నిత్యంబు జ్ఞా
నఖనీభావము సర్వసామ్య మిదు నెన్నన్ జానకీనాయకా! ౪౦

మ॥ పరిశీలింప భవత్ప్రభావ మెవఁ డోపంజాలుఁ? గాంక్షించి యె
వ్వరు నీదాస్యముఁ జేయుచుండుదురు దేవా! వారినే భిక్షు లె
ల్లరిలో శ్రేష్ఠులఁ జేసి జోలె నిడి "మేల్ రా చంక కీబుర్ర నీ
కొఱకే దాచితిఁ దీసికొ"మ్మనెద వాక్కో? జానకీనాయకా! ౪౧

మ॥ అరరే! మూర్ఖుఁడనైతి నీవలనఁ ద ప్పావంతయున్ లేదు శ్రీ
హరి వన్ శబ్దము గంటఁగొట్టినటులే హాళిన్ ధ్వనించుం బురా
ణరహస్యంబుల నట్టియర్థములు గానన్ లేక కష్టంబు శ్రీ
హరియే కూర్చెనఁటన్న మూర్ఖ్యమది గాదా? జానకీనాయకా! ౪౨

మ॥ మనసున్ వాక్కును దేహముం గడఁగి సమ్యగ్రీతి సంశుద్ధిఁ జే
సి నవాంభోజదళాక్షు నిచ్చు మదిలోఁ జింతించి నిండారుభ
క్తిని మూఁడారువిధాల వర్తిలి "నమస్తే దేవ! పక్షీంద్రవా
హన"యంచున్ వినుతించువాఁడె సుజనుండౌ జానకీనాయకా! ౪౩

మ॥ వెయివేల్ గోరఁగఁజాల నేది యెటు లుర్విం బోయినంగాని నీ
దయ నాపైఁ బ్రసరింపఁజేసి భవముం దాటింపు, మాపిమ్మటన్
బయిరాగిం బోషించినన్ సరె మహాభాగ్యంబుగా నెంతు, నిం
తయు స్వాంతంబునఁ జింతఁగైకొన ననంతా! జానకీనాయకా! ౪౪

మ॥ భరితోత్సాహము భక్తిపూర్ణమగు విద్వత్సంస్తవం బెంచి సు
స్థిరలక్ష్మీవిభవాభిరామ మగు మూర్తిం దాల్చి నిత్యంబు వా
రరుదందన్ బహులీలలన్ సలిపి దారా! దిక్కు లేనట్టివా
రి రవంతైనను జూడ విద్ది సరియా? శ్రీ జానకీనాయకా! ౪౫

మ॥ మునిసంఘంబు లనేక భ్రాంతిపడి మున్మందే భవత్సేవఁ గై
కొనెనో కాని నిజంబుఁగన్గొనిన టక్కుల్ జేతు వారౌర! "ద
ర్శన మీవే కరుణానిధీ!" యనినఁ జేరన్ రావు కానీ సుసా
ధనమై తారకమంత్ర మున్న యదిగాదా? జానకీనాయకా! ౪౬

మ॥ ఎవ రేకర్మ మొనర్చిరో వెనుక నేయే భ్రాంతులం గాంచిరో
యవియే పాల్పడు సర్వకాలములయుం దన్నట్టిమూటే నిజం
బవితర్క్యం బగునేని దాసజను లెట్లాహా! పురాకర్మబం
ధవిధుల్ ద్రెంపఁగలారు నిక్కమదిగాదా? జానకీనాయకా! ౪౭

మ॥ గడియల్ జాములుఁ బక్షముల్ ఋతువు లేగం బ్రాయమా పోవఁజొ
ప్పడె, నీ కింక జలాశయస్థితమహావైసారిణంబుఁ స్పృశిం
చెడు గాలం బటు ఘోరమృత్యువు కరాసిం బూని వెన్నంటె నీ
కడ కేఁ జేరితి నెట్లు గాఁ జదో? శుభాంగా! జానకీనాయకా! ౪౮

శా॥ బాలత్వంబునఁ జేయుకృత్యములు జెప్పంజాల నే నిప్పుడే
వేలున్ లక్షలుఁ గోట్లుసంఖ్యలుగ సర్వే ఘోరపాపంబు లే
వేళం జేసితిఁ జేయుచుంటి నిఁక నీవే దిక్కు దేవేశ! య
జ్ఞాలోలా! వరదానశీల! మణిభూషా! జానకీనాయకా! ౪౯

మ॥ ఇదిగో ధైర్యము లేనివాఁడ నని ముందే తెల్పితిన్ నిత్య మె
య్యది యో శిక్షవిధానశోధితుని జేయం జూతు వద్దాని కో
పుదునా? పిచ్చుక శస్త్రపాతమున కేపోల్కిన్ నిలంగల్గు? న
ట్టిది యే నాదు మనఃప్రవర్తనము దండ్రీ! జానకీనాయకా! ౫౦

మ॥ అవనిం ద్రోవను బోవుమానవుల నాహ్వానింపఁ దోడ్తోడ వ
చ్చి విచారింతురు క్షేమలాభములు, నీచిత్తంబు మాత్రంబు "మా
ధవ! గోవింద! హరే! మురాంతక! పరాత్మన్! సర్వధర్మైకమూ
ల! వరం దేహి" యటం చనం గరఁగ దేలా? జానకీనాయకా! ౫౧

శా॥ కండల్ ప్రేవులు రక్తమాంసములు దుర్గంధాస్థికూటంబులున్
గుండెల్ సంధులు జంతుసంయుతమలక్రోడీకృతగ్రంథులున్
మొండై నీచపువాసనం గొలుపు నీమేనన్ మది న్నమ్మఁ గో
దండోద్భాసితవామహస్త! రిపుహర్తా! జానకీనాయకా! ౫౨

మ॥ వయసా? క్షీణముగాఁ దొడంగె, నిఁక నీవా? కాన రావైతి; వే
ది యుపాసించుట కెంతకాల మగునో? దేవా! కడంకన్ నిరా
మయమున్ నిష్కలుషంబునైన తమ నామధ్యానముం జేతు నే
మయినం జేయుము సూర్యవంశవరజన్మా! జానకీనాయకా! ౫౩

మ॥ ఇపుడా స్నేహము నీకు నా కరయఁ దండ్రీ! సాక్షివై యొప్పి నీ
వెపు డేరూపముతోడ నేతనువులం దెట్లుండినం గాని యొ
క్కపు డైనన్ విడిపోక నీన్ గలిసి కాదా? జీవుఁ డొప్పారు ని
ట్లు పరుంగా నను నెంచ నేటికి? దయాళూ! జానకీనాయకా! ౫౪

మ॥ పరిపూర్ణుండ వనాథనాథుఁడవు శుంభచ్ఛౌర్యవీర్యప్రతా
పరిపుస్తోమకురంగసింహమవు నాపైఁ బ్రజ్ఞలం జూడ సు
స్థిరదీనావనబద్ధకంకణుఁ డనం దీపించు నీకీర్తి ధీ
వరు లేరీతిఁ బ్రశంససేయుదురు దేవా! జానకీనాయకా! ౧౫

మ॥ కలికాలం బను చీకటిం దిరిగి దుఃఖవ్రాతసంపాతవి
హ్వలదారాత్మజవిత్తభృత్యపశుగేహారామకల్లోలసం
కులసంసారమహోదధిం బడి కడుఁ క్షోభించి నిన్వేడితిన్
విలసద్దివ్యకరావలంబ మిడ రావే! జానకీనాయకా! ౧౬

మ॥ భువి పాదంబులు, శైలపాళి కుధరంబుల్, సంద్రముల్ కుక్షి, చం
ద్రవివస్వంతులు నేత్రముల్, తరులతారామాళి రోమాళి, ద్వీ
పవతుల్ నాళ్ళు, శిరంబు స్వర్గమగు, నీభంగిన్ భవద్దివ్యరూ
పవిలాసంబు జగంబు సర్వముఁ దలంపన్ జానకీనాయకా! ౧౭

మ॥ ఘనదారిద్ర్యుని గౌరవించుట యసంగాఁ బ్రీతియౌ నీకు, భూ
జను లైశ్వర్యసమేతు నే ప్రియమనీషం జూచి భావింతు రీగా
ని నిరాధారుని జూడనెంచ, రగుటన్ నీకన్న దిక్కెవ్వరు లే
రనిసం బ్రోవ వదేమి? పాక్షికత యేలా? జానకీనాయకా! ౧౮

మ॥ భయమేలా? యికఁ నిక్క మే పలికెదన్ స్వామిత్వ మిట్లుండునా?
పయిమాటల్ గరుణాసముద్రుఁ డని చెప్పన్ వింటిఁగా, కేల రా
వయి తెన్నండు ననాథు నన్ను, నిఁక నే నన్మత్పరీతాపమం
తయుఁ బోఁద్రోలి యశంబు నిల్పుకొనరాదా? జానకీనాయకా! ౧౯

మ॥ వరదానోద్యమకంకణుండ, వఖిలాపద్బంధురత్నంబ, వా
శరజాలాటవివహ్నివైన నిను హృత్సంస్థానమం దుంచెదన్
నరులన్ వేడ మనంబుగొల్పదు, మహానాకాధిరూఢుండు సా
గరముం దాటుచుఁ దెప్ప పీడఁడె? శుభాంగా! జానకీనాయకా! ౨౦

మ॥ ఒకగ్రామంబునకుం బథంబు లవి యెన్నో కల్గుచందాన స
త్యకలాపూర్ణుని నిన్నుఁ జేరుటకు శాస్త్రస్తోమ మొప్పారె భ
క్తికలాపంబునఁ జేసి కొంద అనురక్తిం గొంద ఆత్మానుభూ
తికులై కొందఱు నిన్నుఁ జేరిరి దయాబ్ధీ! జానకీనాయకా! ౨౧

మ॥ మతిహీనుం డనఁబోక సత్యముఁ బరామర్శించి తత్త్వార్థ మూ
దృతి నొక్కించుకఁ దెల్పి పొమ్మనిన నింకెట్లేగుదుం, జక్కరం
గుతుకత్వంబున మెక్కుచీమ యెటకేగుఁగ రాఘవా! నాకిఁ కే
గతిమైనన్ సరె నిన్ను వీడ నఖిలజ్ఞా! జానకీనాయకా! ౬౨

మ॥ కరుణం జూడకయున్న భూమి రజమా, ఖద్యోతమా హేళి, సా
గరమే స్థండిలభావ మొందును, భవత్కారుణ్యభాగ్యంబు గ
ల్గ రజంబే భువియౌ, మిడుంగుఁ బురువే ఖద్యోతుఁడౌ, స్థండిలం
బరయన్ సిందుపముద్ర మానుగద! దేవా! జానకీనాయకా! ౬౩

మ॥ శతముల్ భాగవతాపచారములు నిచ్చల్ జేసితిం భక్తసం
తతులన్ మానసవాచికక్రియల నత్యంతంబు దూషించితిన్
మితిలే కిట్లు మహాపరాధములు స్వామీ! చేసితిన్ మీఁద నా
గతి యెట్లో? రఘువంశసాగరశశాంకా! జానకీనాయకా! ౬౪

మ॥ జగతిన్ జంగమసంతతుల్ బహుగతిన్ జన్మంబులం గాంచుఁ గా
ని గుణాతీతలసత్ప్రభావు సుజనానీకస్తుతున్ నిన్నుఁ గాం
చఁగలే దెద్దియు, మానుషత్వ మఖిలేశా! దుర్లభం బట్టిదా
ని గనన్ లాభ మదేమి నిన్నుఁగనఁ డేనిన్? జానకీనాయకా! ౬౫

మ॥ చిదచిద్రూపవిశేషభాసురమహాశీలంబు బెంపారస
త్యదయాదీక్ష వహించి దాసజను లత్యంతంబు సేవింప స
ర్వదిశల్ రత్నకిరీటకాంతుల రహింపన్ లక్ష్మితోఁ గూడ నా
మదిఁ గన్పింపవె యొక్కమాఱు గుణధామా! జానకీనాయకా! ౬౬

మ॥ కనదంభోరుహనేత్ర! దుర్దిన మనంగా వేఱుగా నుండునా?
ఘనమాధుర్యరసప్రవాహకలనాగంభీరమౌ త్వత్కథా
లినిఁ గీర్తింపని నాఁడు దుర్దినము నాళీకప్రియున్ మబ్బు గ
ప్పిననాఁ డెట్టులు దుర్దినంబగుఁ గృపాబ్ధీ! జానకీనాయకా! ౬౭

శా॥ ఏలోకంబుల నేగృహంబుల మ తేయేజాతులం దెన్నిజ
న్మాలం గాంచినఁగాని మీచరణపద్మధ్యానసౌభాగ్యదం
బౌ లాభం బెదఁ గూర్పు మద్ది సుఖదంబై శాశ్వతానందల
క్ష్మీలీలానుభవప్రభావ మొసఁగున్? శ్రీ జానకీనాయకా! ౬౮

మ॥ 'తలిదండ్రుల్ హితులుం గుమారులు'ను బాంధవ్యంబు వ్యర్థంబు, జీ
వుల నా సూర్యతనూజుఁ డీడ్చుకొని పోఁబో "వద్దువద్దం"చు నా
వల నెవ్వారును నిల్పలే రపుడు నీ బాంధవ్యమే దిక్కుఁ గాకే
వలపుల్ నామదిఁ గల్గఁ జేయకుము దేవా! జానకీనాయకా! ౧౯

మ॥ ఒకఁడే యగ్ని సమస్తభూజములయం దొప్పారి దానగ్నియు
న్నొకభూజంబులనుండి వెల్వడువిధానన్ సర్వదేహంబులం
దొక నీవే తగి సాధురూపముల నోహో! నీవిభావంబు నొ
క్కొకమాఱద్భుతమొందఁ జూపెదవు జిష్ణూ! జానకీనాయకా! ౨౦

మ॥ గురుశాస్త్రంబు లనేకముల్ గల, వనేకుల్ దాపసశ్రేష్ఠులా
దిరహస్యంబు లెఱుంగఁగల్గిన మహాతేజోవిశిష్టుల్ గలా,
రరరే! వానికి, వారికిం, దెలియనేరన్ రాని నీరూప మె
వ్వరు నాబోంట్లు గనంగలారు? నుతదేవా! జానకీనాయకా! ౨౧

మ॥ తపముల్ దానములున్ మహాక్రతువులున్ ధర్మంబులున్ సంపదల్
జపముల్ వేదవిధానముల్ విఫలముల్ సర్వాశ్రితవ్రాతదా
స్యపరాధీనుఁడవైన నీపదములం దర్పింపఁడేనిన్ రమా
ధిప! దీనావనబద్ధకంకణ! దయాబ్ధీ! జానకీనాయకా! ౨౨

శా॥ ఏకల్పాంతరమందుఁ జేయఁబడు దోషేచ్ఛల్ గుమిఁగూడెనో?
యేకర్మాళి ఫలంబు లందుకొనెనో? యేపాపముల్ దూకెనో?
యేకార్పణ్యము గూడెనో? యెఱుఁగ, నా కీయైహికంబైన చీ
కాకుం గూర్తువు సైఁచు టెట్లు? వనజాక్షా! జానకీనాయకా! ౨౩

శా॥ కాయల్ గాయఁ దొడంగె హస్తములు మ్రొక్కన్ లేక, హా! నల్లబం
డాయెం జిత్తము చింతసేయుచుఁ, ద్వదీయంబౌ స్వరూపం బదే
దీ యొక్కింతఁ గనన్ బ్రపంచమున నెంతే జాడలన్ వేచి కం
డ్లా? యెఱ్ఱంబడసాగెఁ గన్పడ విదేలా? జానకీనాయకా! ౨౪

మ॥ ధరణిన్ స్థావరజంగమాకృతులచేతన్ వెల్గు దీవందు ని
గ్భరయోగాస్వతు లైన నీతనువు పుష్పంబో? ఫలంబో? మహా
గిరియో? ధేను వొకో యటంచు మదిఁ దర్కింపంగ నేఁ జాల నీ
స్ఫురదాకారముఁ గానిపింపుము స్వయంభూ! జానకీనాయకా! ౨౫

మ॥ ఒకచో దుర్విధి నీదు భక్తుఁ డతిదుష్టోదంతుఁడే యైన రో
యక వానిం గృపఁజూచి తీరెదవు నీ వాటంకముల్ బాపి, బా
లకుఁ డాటంగల కూర్మి నేమి దెసల్ గన్పింపమిన్ బావిలో
నికి జారం గని తండ్రి తీసికొనకున్నే? జానకీనాయకా! ౨౬

శా॥ నీస్వాధీనమొనర్చి జీవితము, నిన్నే నిష్ఠఁ బూజించి నీ
కై స్వాత్మార్పణఁ జేసి భూతములయిక్కుల్ నిన్నుగాఁ జూచు ము
ఖ్యస్వాభావికతన్ వసించుట యశక్యం బయ్యె, నీవైనఁ దం
డ్రి! స్వాధీనముఁ జేసికొ మ్మఖిలమున్ శ్రీజానకీనాయకా! ౨౭

మ॥ అయయో, చరిత్రచర్వణం బగుట నా కాయుర్వ్యయం బాయె, శ్రీ
దయితా! త్వచ్చరణారవిందయుగళధ్యానామృతాస్వాదని
ర్భయయోగంబు లభింపఁ జేయు మనుచుం బ్రార్థించితిన్ సమ్మతిం
చి యథాసౌఖ్యముఁ గూర్పు మింకననుజన్ శ్రీజానకీనాయకా! ౨౮

మ॥ అనఘా! భక్తి కొలంతయైన భవదవ్యాజానురాగంబు బో
మ్మనినం బోవునె? బిడ్డయాఁకలికి మాంద్యంబైనఁ దన్మాతకున్
స్తనముల్ శుష్కములౌనె! తప్పు లెట్టులైనన్ నన్ను రక్షింపఁ బా
వననామా! నిఖిలావనీరమణసేవ్యా! జానకీనాయకా! ౨౯

మ॥ సతతం బీజగముం దనిత్యతను సంస్థాపించి చిత్తంబు ని
ర్గతమోహాభ్యసనాయమున్ సుజనసాంగత్యైకశుద్ధంబు ని
ర్జితవైషమ్యముగా నొనర్చి దనుజారీ! "యాయి రన్నం ప్రియ
చ్ఛతి" యన్ దార్ఢ్యముఁ గల్గఁ జేయు మఖిలేశా! జానకీనాయకా! ౩౦

మ॥ జను లాత్మీయము లైన కృత్యము లవే చందాన నున్నన్ మహా
ఘనకార్యంబు లటంచు నెంచెదరు 'దాఁ గాంక్షించు స్త్రీ రంభ, ము
న్గినదే గంగ' యటన్నరీతి నిజమున్ వీక్షింప రింతేన నో
యనఘా! సత్యవిచారు లెట్లవుదురయ్యా! జానకీనాయకా! ౩౧

మ॥ వరకర్మాభ్యసనంబు లేదు, ఋతవాగ్వల్లభ్యమున్ సున్న, భ
క్తిరసంబా? యసలే కొలంతయగు, సద్ధీయుక్తియున్ నాస్తి, సు
స్థిరవిద్యామహిమంబు శూన్యము, నమస్తే యంచుఁ జేదోయి మో
డ్చి రహిం జాగిలి మ్రొక్కుటే పనిగదా శ్రీజానకీనాయకా! ౩౨

మ॥ జపమా వేదవిచారమా విపులమా చాతుర్యమా నిత్యస
త్యపరాధీనతయా కొందే నొకటి కద్దా? నామదిం గొ్రిత్త బి
చ్చఁపువాఁ డెప్పుడుఁ బొ్రిద్దెఱుఁగనిగతిన్ సద్భక్తిఁ బ్రార్థింతుఁ జూ
చి పరీక్షించెద వేని కల్గఁగలనా? శ్రీ జానకీనాయకా! ౮౩

మ॥ ధరణిన్ మాదృశదీనరక్షణమె నీదాక్షిణ్యముం జాటుఁ ద
త్త్వ రహస్యజ్ఞులఁ బ్రోచుటెంతటిమహత్త్వంబౌను, మేఘుండు భూ
రి రసస్రావముఁ బైరపై నిడినఁ గీర్తింపంబడుంగాని, సా
గరమందున్ గురిపింప లాభమె శుభాంగా! జానకీనాయకా! ౮౪

మ॥ నీవే తల్లివి దండ్రివిన్ గురుఁడవు, న్నీవే విపద్బాంధవుం,
డీవే నాయిలువేల్పువున్, నిజముగా నీవే సఖుండుం, బ్రభుం
డీవే, సంపద లీవె, యేడుగడ లీవే, నిన్నుగా కన్యమిం
కేవేళం దిలకింపఁజాల గతి నీవే జానకీనాయకా! ౮౫

మ॥ ఇదమిత్థం బని చెప్పఁ జాలుదురె బ్రహ్మేశానవృత్రాంతకా
ది దిశాధీశు లహర్నిశంబును మహాధీయుక్తులై వేదముల్
మదిఁ జింతించి భవన్మహత్త్వము జగన్మాయాగతభ్రాంతిఁ గాం
చెద, రే నెంతటివాఁడఁ జెప్పుటకిఁకన్ శ్రీజానకీనాయకా! ౮౬

మ॥ ధరపై వీఁడు జనించు వీనిమన సత్యంతంబుఁ గాఠిన్యమం
దిరవౌనే మొయుటంచుఁ బూర్వమున నెంతేఁ బర్వతారణ్య సం
చరణాభ్యాసముఁ జేసి వాఁడ విపు డీశా! నాకు భాగ్యంబు సు
స్థిరమై పండె వసింపు మింక మదిలో శ్రీజానకీనాయకా! ౮౭

మ॥ ఉదయం బస్తమయం బటంచు నెపు డెంతో తుష్టిమైఁ జూచు చుం
డెద నాకాయువు బోవుచుండు టెఱుఁగన్, నీగాథలం బ్రొద్దుఁబు
చ్చఁ దరంబౌ నెటు? గామ మోహము లుదంచద్రీతి బాధించు
దీనదయావారిధి! మూఢచిత్తుఁడను గానన్ జానకీనాయకా! ౮౮

మ॥ నిగమంబుల్ స్మృతులుం బురాణములు నిర్ణీతార్థవేదాంత మా
పగిదిం దర్కము నన్ని వ్యాకరణ మూహ్యాపై వ్యంగ్యశబ్దధ్వని
స్థ గుణాలంకృతు లెల్లఁ జాలవు భవత్తత్త్వంబు వర్ణింప నె
ద్దగనే వారినెడు బద్ధేయుల్ నిలుచునే శ్రీ జానకీనాయకా! ౮౯

మ॥ ఒకచేరీతిగ నిట్లు కోరెదవు మేలో యిద్ది నీకంచు మె
చ్చక పోపామ్మన నేమిసేయుదును వాచాలత్వమే నాదుజి
హ్వకు నైసర్గికకృత్యమయ్యెను మిముల్ వాంఛింప కెవ్వారిఁ జే
రి కరంబుల్ ముకుళించి వేఁడుదు నయో శ్రీజానకీనాయకా! ౯౦

మ॥ భవదంఘ్రిద్వయిఁగొల్వఁ గల్గినయెడన్ భ్రాంతుల్ గలంగించినన్,
సువిరాగంబు జనించి చిత్తముఁ గడున్ శోధించినన్, భూజనం
బవివేకం బనినన్, వివేక మనినన్, హర్షంబుఁ గోల్పోయినన్,
శివముల్ గల్గిన, నమ్మతంబులెయగున్ శ్రీజానకీనాయకా! ౯౧

మ॥ మును నేఁ గాంచిన జన్మ లెన్ని గలవో? ముఖ్యంబుగా నందుఁ జే
సిన దోషప్రకరం బదెంత గలదో? చింతింప నవ్వానితో
నెనయా జన్మ లిఁకెన్ని గల్గునొ? మురారీ! నీవు మన్నింపఁ జూ
చిన నన్నవ్వి చలింపఁ జేయఁగలవా! శ్రీ జానకీనాయకా! ౯౨

మ॥ ఘనదారిద్ర్యకృశుండు దీర్ఘమున కేగన్ రాలు వర్షించురీ
తిని బేరాసకు నైదు లంకణము లర్థిం జేయుఁ బథ్యంబు నం
దును జొన్నన్నము ప్రాప్తమౌకరణి నిన్నుం గాంచ యత్నింపఁ జూ
చిన షడ్వర్గము సాగనీయ దకటా! శ్రీజానకీనాయకా! ౯౩

మ॥ కనియో కానకయో మఱెట్టులో యనేక క్రూర ఘోరాఘ సం
జన నోద్దేశ్యములం జరించి కడునైచ్యం బొంది లోఁ గుంది దా
సుని దోసాలకు దండమే సరి యటంచున్ హస్తముల్ మోడ్చి చే
సిన తప్పుల్ క్షమియింప వేడితి నినున్ శ్రీజానకీనాయకా! ౯౪

మ॥ వినయం బబ్బిన విద్యసున్నయగు, సద్విద్యావివేకంబు లో
ప్పిన శాంతిస్ఫురణంబుగల్గ, దది ప్రాప్తింపన్ సదాచారవ
ర్తనముం గల్గకయుండు, నయ్యదియుఁ బ్రాప్తం బైన సంపత్తియుం
దనరంబో, దిఁక భక్తి దుర్లభముగాదా! జానకీనాయకా! ౯౫

మ॥ పలుమాటల్ పెనుమార్గముల్ బహులసద్భావంబులున్ గ్రంథముల్
గలరీతుల్ బుధు లానతీయ నవి యాకర్ణించి కర్తవ్యతా
కలనం బేమరి యెట్లో నీ దయమహోత్కర్షంబుచే భక్తిఁ జే
సి లసత్సౌఖ్యముఁ గాంచినాఁడ నిపుడే శ్రీజానకీనాయకా! ౯౬

మ॥ మెఱుఁగుల్ దంతికరాంతముల్ శకటనేమి ప్రాభవంబుల్ జలా
క్షరవిన్యాసము లైనదేహవనితాగారంబులన్ నిత్యమం
చు రహిన్ వాదములాడి కాలము వృథా శుష్కింపఁగాఁ జేయుదుం
జిరసౌఖ్యంబు గణింప నేరనయితిన్ శ్రీజానకీనాయకా! ౯౭

మ॥ ప్రకటోర్వీధరసానునిర్గతమహాంభస్స్రోతముల్ నీచవా
టికలోనం గల నీటిజాలుఁ జడలేటం జేరి తద్రూపనా
మకముల్ లేక సమత్వ మొందినటు లాత్మజ్ఞాను లజ్ఞాను లే
రికి నైనం దమసేవ తుల్యమెకదా? శ్రీజానకీనాయకా! ౯౮

మ॥ కరుణాసాగర! నీ కృపామహిమ వక్కాణింప శక్యంబె? ము
ష్కరచిత్తుండని యేవగించుకొన కేఁ గాంక్షించువృత్తంబు లీ
వరుసం బూర్తి నొనర్చి తింకఁ గవితావామాక్షిఁ జేపట్టి సు
స్థిరఁ గావింపుము, నన్ను జేవిడువకో శ్రీజానకీనాయకా ౯౯

మ॥ జను లీతండు మహాత్ముఁ డంచనుటకో సత్పూరుషుం డంటకో
ఘనవిద్యానిధియన్ సుకీర్తి కొఱకో కాదిట్లు సద్భక్తి చే
తన నేనీ శతకంబు వ్రాసి తమపాదద్వంద్వమం దర్పణం
బొనరంజేసితి సత్యమియ్యది దయాళూ జానకీనాయకా! ౧౦౦

మ॥ హరి! వైఖానససూత్రజాతనరసింహాచార్యసర్వాంబికా
వరపుత్రద్వయిలోన నగ్రజుఁడు గోపాలాభిధానుండు త్వ
చ్చరణాంభోరుహదాసదాసుఁ డఘనాశప్రీతి నిస్గార్చి సు
స్థిరుఁడై వృత్తశతంబు వ్రాసెఁ గొనుమీ శ్రీజానకీనాయకా ౧౦౧

శా॥ శ్రీమత్తమ్మరపట్టణాధిపతివై! సీతావధూయుక్తుఁడై
సోమాదిత్యసహస్రభాప్రచయతేజోమూర్తివై దాసవ్రా
తాకామాపూరణకల్పకంబయి లసత్కల్యాణముల్ గూర్చు శ్రీ
రామారాముఁడు రామచంద్రుఁ డిటు జేరందీసెనస్మత్కృతిన్.

మంగళమహాశ్రీ.

మంగళము మన్మథసమానసుశరీర! శుభమంగళము శూలినుత! వీరా!
మంగళము దానవవిమర్దనసమర్థ! జయమంగళము యోగిహృదయేశా!
మంగళము దాసజనమానితవిశేష! శుభమంగళము దివ్యమణిభూషా!
మంగళము సమ్ముదితమైథిలసుతాఢ్య! జయమంగళము తమ్మరపురీశా!

శ్రీ సీతారామచంద్రార్పణ మస్తు.



శ్రీ

వేదగిరి నృకేసరి తారావళి.

ఉ॥ శ్రీరమణీకళత్ర! యతసీకుసుమాంచితగాత్ర! ధర్మవి
స్తారలసచ్చరిత్ర! హరధాతృకృతస్తుతిపాత్ర! ఘోరసం
సారమహాంధకారచయసారసమిత్ర! సురారిజైత్ర! వి
స్ఫారవిచిత్ర! వేదగిరివాస! దయాలహరీ! నృకేసరీ! ౧

ఉ॥ శ్రీవనజాక్ష! దుష్టజనశిక్ష! దయామయవీక్ష! కూని సం
జీవనదక్ష! నవ్యతులసీజలజాగరుచందనాదిసం
భావితవక్ష! సంశ్రితసభాజనకక్ష! విరోధిరూక్ష! స
త్పావనదీక్ష! వేదగిరివాస!దయాలహరీ! నృకేసరీ! ౨

చ॥ దురితతమఃపతంగ! ఖరదూషణదుర్మదభంగచంగ! సం
భరితసుఖాంతరంగ! యనుభావితసాధుజనానుషంగ! రా
గరహితభక్తసంగ! భుజగప్రతిపక్షతురంగ! హస్తసం
భరితరథాంగ! వేదగిరివాస! దయాలహరీ! నృకేసరీ! 3

చ॥ సనకసనందనాదిమునిసన్నుతపాదసరోజ! భక్తహృ
ద్వనరుహభృంగరాజ! సతతస్ఫురదున్నతతేజ! పంకజా
సనముఖదేవతేష్టఫలసాధనకల్పకభూజ! ధర్మపా
వనతరుబీజ! వేదగిరివాస॥ దయాలహరీ! నృకేసరీ! ౪

చ॥ కుసుమశరోపమాననవకోమలమేఘశరీర! రుక్మిణీ
రసికమనోజ్ఞచోర! వరరాజకలాధరమానసాంబుజ
ప్రియమరసద్విహార! రిపువర్గవనీవిహరత్కుఠార! తా
పసపరివార! వేదగిరివాస! దయాలహరీ! నృకేసరీ! ౫

ఉ॥ భూపవనాంబరాగ్నిజలభూతవివృద్ధజగన్నివాస! ది
గ్వ్యాపితసవ్యశోవిశదభాస! సురాహితకంఠలుంఠనా
రోపితదోర్విలాస! రుచిరూషిత కాంచనవాస! దాసహృ
త్పాపనిరాస! వేదగిరివాస! దయాలహరీ! నృకేసరీ! ౬

చ॥ పరమపవిత్రయోగిజనవాంఛితపాదపరాగ! యిందిరా
కరమణికంకణోల్లసదఖండరుచిస్ఫుటవామభాగ! శ్రీ

కరభుజగేంద్రతల్పపరికల్పితదివ్యసుషుప్తియోగ! భా
స్వరగుణపూగ! వేదగిరివాస! దయాలహరీ! నృకేసరీ! ౭

చ॥ వరమణిభూష! ఘోరభవభారహరప్రతిభావిశేష! భూ
సురపరితోష! ధర్మగుణశోభితఃస్తులసత్యభాష! సం
భరితవిచిత్రవేష! నిజభక్తమనోంబుజపూష! ధూతదు
ర్భరతరదోష! వేదగిరివాస! దయాలహరీ! నృకేసరీ! ౮

చ॥ పరమదయాలవాల! పరిపంథివనానలకీల! క్షీరసా
గరతరళోర్మిశీకరవికాసితమౌక్తికజాల! నిశ్చలా
బ్ధిరససమానయోగపదవీగతసాధుజనానుపాల! భూ
ధరణవిలోల! వేదగిరివాస! దయాలహరీ! నృకేసరీ! ౯

ఉ॥ లోకనాపకృద్దనుజలోకపరీవృతసోమకాసురా
స్తోకతరప్రతాపపటుదోర్బలకాననవీతిహోత్ర! నా
ళీకభవాతరంగ సుదృఢీకృతభాసురవేదసూత్ర! శో
భాకరగాత్ర! వేదగిరివాస! దయాలహరీ! నృకేసరీ! ౧౦

ఉ॥ మందరభూమిభృద్వహనమానితనిష్ఠురపృష్ఠభాస్వర
త్సుందరకచ్ఛపాకృతివిశోభిత! సర్వసుపర్వమానసా
నందసుధాప్రదాత్మకరుణాగుణభూషిత! దేవదేవరా
డ్వందిత! భవ్యవేదగిరివాస! దయాలహరీ! నృకేసరీ! ౧౧

చ॥ జలనిధివేష్టితోర్వీతలసంతతజంతుసముద్ధృతిప్రశ
స్తలసదుదారభాసురవిషాణవరాహశరీర! గాఢదో
ర్బలవిపినాంతరస్థితహిరణ్యదృగున్మదకుంభిమారణో
ద్బలహరివీర! వేదగిరివాస! దయాలహరీ! నృకేసరీ! ౧౨

చ॥ ప్రలయదివాకరప్రతివిభాసదృగబ్జదధన్నృకేసరీం
ద్రలలితదేహ! మేరుశిఖరప్రతిమానసురారినాయకో
జ్జ్వలభుజసారపావకనివారణనిర్భరవారివాహ! ధీ
బలజితమోహ! వేదగిరివాస! దయాలహరీ! నృకేసరీ! ౧౩

ఉ॥ వాసవరాజ్యపీఠసమవస్థిత రాక్షసరాజసంఘదు
ల్లాసహరప్రతాప! శుభలక్షణబాడబవంశసంభవా

ద్భాసితఖర్వరూప! సుపథప్రణతాఖిలలోకరక్షణా
భ్యాసకలాప! వేదగిరివాస! దయాలహరీ! నృకేసరీ ౧౪.

చ॥ పరమతపోవిశేషరుచిభాసురభూసురజాత! క్రూరభూ
వరసకిరీటమస్తకవిభంగ విధానపరీత! దోర్విలా
సరుచిరసత్పరశ్వథలసద్ధ్వజకీర్తిసమేత! శాంతిత
త్పరసముపేత! వేదగిరివాస! దయాలహరీ! నృకేసరీ! ౧౫

ఉ॥ క్ష్మాతనయామనోవిమలసారసమిత్ర! దశాస్యకంఠసం
ఘాతవిలుంఠనప్రథితకార్ముకధారణచిత్ర! కోసల
క్ష్మాతలనాథపుత్ర! హనుమత్ స్తవనీయచరిత్ర! భక్తహృ
త్పాతకజైత్ర! వేదగిరివాస! దయాలహరీ! నృకేసరీ! ౧౬

ఉ॥ మోహనవేణుగానరసమోహితగోపవధూభుజంగ ! రా
ధాహృదయాబ్జభృంగ ! హిమధామనిభాననభాసురాంగ! దా
సాహితకారిదుర్జనచయాంధతమిస్రపతంగ ! భక్తసీ
వాహితసంగ ! వేదగిరివాస! దయాలహరీ! నృకేసరీ! ౧౭

చ॥ ప్రవిమలశాంతమానసవిభావితసుందరబుద్ధరూప ! దై
త్యవిసరకామినీహృదయదాహకమోహకవాక్ప్రతాప ! వి
శ్వవిశదబోధనాద్యఖిలభావనిరూపితసత్యదీప ! ప్రా
భవహృతపాప ! వేదగిరివాస! దయాలహరీ! నృకేసరీ! ౧౮

ఉ॥ క్రూరసురారిసంఘగళకుంఠనఘోరకృపాణశౌర్యవి
స్తారభుజప్రతాపవితథప్రతివీర ! సుధీహృదబ్జసం
చార ! సితాశ్వసంగ్రథితజైత్రవిహార ! శుభప్రచార ! భూ
భారవిదార ! వేదగిరివాస! దయాలహరీ! నృకేసరీ! ౧౯

చ॥ సురుచిరభక్తియోగపరిశోభితదైత్యతనూజచింతనా
పరిమితతోష ! భక్తజనపాలనసుస్థిరవేష ! దుష్టభీ
కరపరిభాష! సంయమినికాయమనోహరవాగ్విశేష ! భా
స్వరమణిభూష ! వేదగిరివాస! దయాలహరీ! నృకేసరీ! ౨౦

చ॥ దశవదనానుజాత్మపరితాపహరాంచితధైర్యసార! ది
గ్విశదయశఃపరిపూర్ణరఘువీర ! నిజాంఘ్రియుగాశ్రితార్యసం

ఘుశరధిశర్వరీకర! యఖండపరాక్రమదుర్నివార ది
వ్యశుభవిచార! వేదగిరివాస! దయాలహరీ! నృకేసరీ! ౧౧

ఉ॥ వారిచరప్రపీడనని వారణభూరినమోనమః క్రియా
వారణవారణార్తిహర! వారిజనాదవిఘూర్ణితాష్టది
గ్వారణకర్ణకోటర! వికాసితకీర్తివిలాసమంగళ
స్వైరవిహార! వేదగిరివాస! దయాలహరీ! నృకేసరీ! ౧౨

ఉ॥ భారతవర్షగౌరవశుభప్రతిపాదకద్రౌపదీభయో
త్తారణమానరక్షణవిధానవరిష్ఠ! సుయోధనాదిధా
త్రీరమణోద్ధతాద్భుతకరీంద్రమృగేంద్రకలాగరిష్ఠ! ని
ర్వైరపటిష్ఠ! వేదగిరివాస! దయాలహరీ! నృకేసరీ! ౧౩

ఉ॥ గౌతమకామినీభవవిఖండనపాదరజః ప్రభావ! గో
త్రాతనయాపరిగ్రహణతత్పరసత్వరితస్వభావ! ధా
త్రీతలనాథరాజితకిరీటమణిప్రవిభాసనూపుర
వ్రాతవిరావ! వేదగిరివాస! దయాలహరీ! నృకేసరీ! ౧౪

చ॥ చిరసువిచారసద్గుణవిశిష్టధ్రువావనిపాలపూజనా
పరిమితహార్దభూషిత! భవప్రముఖాఖిలదేవతోన్నత
స్థిరపదవీప్రదానపరిశీలనశోభిత! సర్వలోకభా
స్వరహృదుపేత! వేదగిరివాస! దయాలహరీ! నృకేసరీ! ౧౫

చ॥ సలలితభోగిభోగవిలసన్మృదుతల్పశయాన! నిత్యవి
స్తులకరుణానదీన! పరితోషితగోపవధూనిధాన! కో
మలతులసీకుశేశయసమంచదురస్స్థలభాసమాన! స
త్ఫలసువిధాన! వేదగిరివాస! దయాలహరీ! నృకేసరీ! ౧౬

ఉ॥ శ్రీకరసౌఖ్యవేదశిఖరిస్థితరాజ్యరమాధవేతి నీ
రాకరభాసమానసుగుణాభరణేతి సదామదీయవా
గ్వ్యాకృతి రస్తు సర్వభువనాంచితకార్యవిధాన మస్తు శో
భాకమనీయభాస్కరనిభాయ నమోస్తు నృసింహమూర్తయే. ౧౭

శ్లో॥ వైఖానసాన్వయోద్భూత। నృసింహాఽచార్యసూనునా
తారావళిః కృతా భక్త్యా। గృహ్యతాం శ్రీనృకేసరీ. ౧౮

ఇతి, శ్రీః

శ్రీకోదండరామదండకము.

శ్రీభూమిజాహృత్సరోజామృతాస్వాదభృంగస్వరూపా! మ
హీపా! హిరణ్యాదరేశానబ్రహ్మాద్యమర్త్యోత్తమాంగస్ఫురద్రత్న
కోటీవిరాజత్పదాంభోరుహా! భక్తపాపాపహా! దీనకల్పక్షమాజా!
విపశ్చిన్మనోదుఃఖసంఘాతతూలౌఘదావానలా! సత్యశీలా! సుధీ
సన్మయూరోత్సుకాంభోధరా! సాదరా! దానవానీకశాఖాఫలాం
కూరరాజన్మహారావణోర్వీజసంహారరఘుఃఝూనిలా! దివ్యలీలా! దయా
సింధుమూర్తీ! సదాధర్మవర్తీ! జగచ్చక్రవర్తీ! సముద్భద్రకీర్తీ!
త్రయీసంచయం బగ్రతం దొంగిలింపన్ మహాంభోధిలో మీనదే
హుండవై సోమకుం దుంచి వేదంబు సాధించి వేధం బునస్సృష్టిసంధా
తగాఁ జేయవే, జేయవే మేలు దేవాళికిం గూర్మరూపంబుచే మందరా
గంబుఁ బైకెత్తి, యుర్వ్యాత్తునన్ దంష్ట్రపై నిల్పి భూమిన్ సముద్రంబులో
మున్గకుండన్ మహాదంష్ట్రివై స్వర్ణనేత్రున్ విదారింపవే, వైరిదృంగిం
పవే శ్రీనృసింహుండవై, పెంపవే మేనబ్రహ్మాండము న్నిండవై
రోచనిన్ భూమి దానంబు యాచించి ఖర్వుండవై, బ్రహ్మతేజుం
డవై రాజకోటిం గుఠారంబుచేఁ గంఠముల్ దుంపవే, జంపవే రావ
ణోద్దండశుండాలమున్ జానకీనాయకాఖ్యాతసింహస్వరూపంబుతో,
రోహిణీపుత్రవేషంబు మైదాల్చి శ్రీకృష్ణతేజంబుతో భూమిభారంబు
సాంతంబుఁ గావింపవే, దుంపవే వైరిదారాంతరంగంబులన్
వే గరంగించి, క్రూరాత్ములన్, దుష్టులన్ నాశముం జేతు వౌరౌర!
నీచిత్రముల్ వెగ్గలం బుగ్గడింపం బ్రపంచోద్భవస్థేమభంగాదిలీలా!
జగన్నాయకా! సాదరాయత్తచిత్తాంబుజా! దీనబంధూ! మహాకష్ట
సంసారమోహాంధకారాబ్ధిలో మున్గియున్నాఁడ నీవాఁడ నీదాసుఁ
డం గాన నన్ గావు మోతండ్రి! శ్రీ తమ్మరగ్రామవాసా! రమా
చిద్విలాసా! ధరిత్రీసుతానాయకా! భద్రసంధాయకా! దేవ! కోదండ
రామప్రభో! తే నమస్తే నమస్తే నమః.



స్తోత్రపంచకమ్.

౧. శ్రీజానకీహృదయపంకజపద్మమిత్రం
శ్రీకంఠచిత్తనిలయాంతరభాసమానం
హైరణ్యచేల మఘబీజవినాశమూలం
శ్రీతమ్మరాఖ్యనగరీస్థితరామ మీడే.

౨. పౌలస్త్యమత్తగజసింహకిశోర మాద్యం
నీరంధ్రనీలమణిభాసితదివ్యదేహం
కాంతిస్ఫురన్మణికిరీటమయూఖదీప్తం
శ్రీతమ్మరాఖ్యనగరీస్థితరామ మీడే.

3. వాతాత్మజా[illegible] మాత్రరక్షం
రక్షోగణానల[illegible] మహీశం
ఈశాదిసర్వదిగధీశకృతప్రభావం
శ్రీతమ్మరాఖ్యనగరీస్థితరామ మీడే.

౪. శ్రీకోసలేంద్రతనయాజరరాష్ట్రచంద్రం
భక్తార్చనీయపదపంకజ మాదిదేవం
రాజేంద్రరత్నమకుటార్చితపాదపీఠం
శ్రీతమ్మరాఖ్యనగరీస్థితరామ మీడే.

౫. నీలోత్పలాభనయనాంచితసత్కటాక్షం
పద్మోద్భవోద్భవసుగానచిరోత్తమాంగం
దాసౌఘసారసకదంబవిలాసహాసం
శ్రీతమ్మరాఖ్యనగరీస్థితరామ మీడే.



శ్రీ భాగవతము.

(గ్రంథకర్త : శతావధాని సంపన్మకుంబ సింగరాచార్యులుగారు.)

ఇయ్యది యథామూలముగను, సలక్షణముగను, బవిత్రభావ ధురంబుగను సరసమైనశైలిలో ఔచిత్యము ననుసరించి రచింపఁ పచున్న యత్యుత్తమ గ్రంథరాజము.

ఇందు అధ్యాయసంఖ్య సూచింపబడినది. విశేషాంశము లను ంధముగా జేర్పబడినవి. ముముక్షువులకును, ధర్మజిజ్ఞాసువులకును, వేదాంతశాస్త్రపరిశోధనపరులకును నవశ్యము బఠింపదగినది.

ప్రథమ సంపుటము— ఇందు ప్రథమ ద్వితీయస్కంధములు గలవు.	వెల రు 1-0-0
షష్ఠమ సంపుటము— ఇందేకాదశ ద్వాదశ స్కంధములు గలవు. ఈ సంపుటము భాగవతమునకంతకును సిద్ధాంతసారమును, భగవద్గీతకు భాష్యరూపమును నై యున్నది. అచ్చులోనున్నది.	1-0-0
శ్రీ భాగవత ప్రథమ పద్యము— త్రిమతవ్యాఖ్యానవిశిష్టము.	0-4-0
గీతావళి— ఇందు శ్రీభాగవతమునందుగల యన్నిగీతములును గలవు.	0-8-0

వలయువారీ క్రింది చిరునామాకు వ్రాయవలెను.—

శ్రీ భాగవతగ్రంథమండలి,

జగ్గయ్యపేట, కృష్ణాజిల్లా.